విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 3, ఆగస్టు 2024 | 8 పేజీలు

చేనేతలకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకోస్తాం: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో ఉత్పత్తయ్యే చేనేతలకు ప్రపంచ స్థాయి గుర్తింపును తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందదేలా చర్యలు చేపడతామని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా చేనేత, జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు అధ్యక్షతన.. జిల్లాలోని మైలవరం మండలంలో టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి పనుల పురోగతిపై.. చేనేత కార్మిక సంఘాల కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో చేనేతలకు పూర్వవైభవం తీసుకు రావడంతో పాటు.. ప్రపంచ మార్కెట్ లో మన చేనేత ఉత్పత్తులకు మంచి గుర్తింపును తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. చేనేత -5లో

వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : డాక్టర్లు రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, రోగులకు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి డాక్టర్లకు సూచించారు. శుక్రవారం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందని వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు వైద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వైద్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని డాక్టర్లు రోగులకు అందుబాటులో -2లో

రూ.25 కోట్లతో కడప రైల్వేస్టేషన్...

ఆధునీకరణ పనులు

అమృత్‌తో మారనున్న రూపురేఖలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అమృత్ భారత్ స్టేషన్స్ స్కీం" తో కడప రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. ఈ స్కీం క్రింద దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఈ స్కీంలో భాగంగా కడప రైల్వేస్టేషన్ ఎంపిక కావడంతో రూ.25 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు చేపట్టారు. అమృత్‌భారత్ పథకం కింద ఏపీలో మొత్తం 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్ల మెంటులో తెలపడం జరిగింది. ఇందులో భాగంగా స్టేషన్‌లోకి రాకపోకల ను సులభతరం చేయడం సర్కులేటింగ్ ఏరియాను విస్తరించడం, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, లిఫ్టులు, ఎక్స్‌లేటర్‌ల నిర్మాణం, ఉచిత వైఫే, వన్‌స్టేషన్ వన్ ప్రొడక్ట్ పథకం కింద స్థానిక ఉత్పత్తులను విక్రయిం చడానికి కియోస్కాలను ఏర్పాటు చేయనున్నారు. గత ఏడాది ఆగస్టు నుండి కడప రైల్వేస్టేషన్ లో చేపట్టిన ఆధునీకరణ పనులు ప్రారంభించారు. ప్రస్తుతం వున్న కడప రైల్వే స్టేషన్ ముఖద్వారంలో వున్న నిర్మాణాల ను పూర్తిగా తొలగించి మరింత ముందు భాగంలో ఆకర్షణీయంగా నిర్మిస్తారు. ప్రస్తుతం వున్న 5 మీటర్లు వున్న మొదటి ప్లాట్ ఫారం ను 25 మీటర్ల వెడల్పుతో గ్రానైట్ తో నిర్మించనున్నారు. దీంతో ప్రయాణీకులు మెరుగైన సౌకర్యాలు లభించనున్నాయి. అలాగే స్టేషన్ మాస్టర్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్, ఆర్.పి.ఎఫ్, జీ.ఆర్.పి కార్యాలయాలతో పాటు గ్రీనరీ, పుట్ పాత్, డివైడర్స్, లైటింగ్, ట్రైన్ లైటింగ్ డిపో, ప్రయాణీకుల నిరీక్షణ, విశ్రాంతి గదులు, పార్సిల్ కార్యాలయం, ఐ.ఆర్.టి.సి తదితర కార్యాలయాలను ప్రస్తుతం వున్న కడప రైలు నిలయం ఎదుట నిర్మించనున్నారు. చివరగా పాత కార్యాలయం తొలగిస్తారు. ఈ పనులన్ని -2లో

ఘోర రోడ్డు ప్రమాదం

- పులివెందుల-కదిరి మార్గంలో ఆటోను ఢీకొట్టిన లారీ
- సంఘటనా స్థలంలో ఒకరు .. ఆస్పత్రిలో మరొకరు మృతి
- మృతులు, క్షతగాత్రులు అందరూ కూలీలే

విశాలాంధ్ర-పులివెందుల: వైయస్సార్ కడప జిల్లాలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పులివెందుల నుంచి కదిరి వెళ్లే మార్గంలో ఆటోను లారీ ఢీ కొట్టిన దుర్ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు కడప ఆసుపత్రిలో మృతి చెందారు. దుర్ఘటన జరిగే సమయంలో ఆటోలో మొత్తం 16 మంది ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రమాదానికి సంబంధించి క్షతగాత్రుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సత్యసాయి జిల్లా తలుపుల మండ లం బత్రేపల్లికి చెందిన వ్యవసాయ కూలీలు ఆటోలో పులివెందుల వైపు బయలు దేరారు. వీరందరూ పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె ప్రాంతంలో వ్యవసాయ పనులు చేసుకోవాల్సి ఉంది. బత్రేపల్లి నుంచి బయలుదేరిన తరువాత పులివెం దుల మండలం నామాల గుండు ప్రాంతానికి ఫర్లాంగు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వీరు ప్రయాణిస్తున్న ఆటో నల్లపురెడ్డి పల్లె ప్రాంతం (ఎడమవైపు) వైపు వెళ్లాల్సి ఉంది. ఇదే సమయంలో వెనుక వైపు నుంచి వస్తున్న ఓ లారీ ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నాగమ్మ అను మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మరొక మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా క్షతగాత్రులను వైద్యం కోసం 108 వాహనం ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో విషమంగా ఉన్న క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రసాయన పరిశ్రమను

మూసివేయాల్సిందే

ఉద్యమానికి రైతు సంఘం మద్ధతు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపుతున్న ముద్దనూరు మండలం పెద్దదుద్యాల గ్రామ సమీపంలోని రసాయనిక పరిశ్రమను (జీఎం ఏకో) మూసివేయాల్సిందేనని రైతు సంఘం నాయకులు ఎం.వి. సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. పరిశ్రమ ఎదుట శుక్రవారం ఆ ప్రాంత ప్రజలు పదవ రోజు కూడా ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో రైతు సంఘం నాయకులు ధర్నా శిబిరాన్ని సందర్శించి ఉద్యమానికి -3లో

విజువల్ క్లిన్ అండ్ గ్రీన్

విశాలాంధ్ర-వీరబల్లి : విలేజ్ మట్లి గ్రామ పంచాయతీని క్లిన్ అండ్ గ్రీన్ పంచాయతీగా సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ గ్రామ పంచాయతీలోని ప్రతి గ్రామంలో చెత్త డ్రైనేజి నీరు నిల్వ ప్రదేశాలను గుర్తించి నిరునిల్వ లేకుండా డౌసర్ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా దిబ్బలు లేకుండా తీసివేయడం జరిగింది చెత్తనుండి సంపద సృష్టించు కేంద్రం నందు వానపముల నుండీ ఎరువు ను తయారు చేస్తున్నాము చెత్త నుండీ సంపద సృష్టించు కేంద్రం నందు పూల మొక్కలు కూరగాయలు పండించుటకు మొక్కలు నాటడం జరిగింది. కనుక ఈ గ్రామపంచాయతిని ఆదర్శ గ్రామ పంచాయతీ గా తీర్చి దిద్దడం జరిగింది. ఈ కార్యక్రమం లొ ఎంపీడీఓ రామచంద్రారెడ్డి పంచాయతీ సెక్రటరీవరప్రసాదరావు ఫీల్డ్ అసిస్టెంట్ బాబు పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో కిచెన్ గార్డెన్ సాగు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఆగస్టు 2 విశ్వనాధపురం లో కొంతమంది మహిళా రైతులకు కిచెన్ గార్డెన్ వేయించడం జరిగింది. కిచెన్ గార్డెన్ అనేది కూరగాయలు మరియు మూలికలను పెంచడానికి నిర్మాణతక తోట స్థలం. పకృతి వ్యవసాయంలో కిచెన్ గార్డెన్ సాగు చేయడం వలన. వాతావరణం భూమి ఆరోగ్యకరంగా ఉంటుంది. కుటుంబంలో మనం తీసుకునే ఆహారం.పెద్దలకు చిన్న పిల్లలకు. ఆకుకూరలు గడ్డ జాతి,క్యారెట్ ,బీట్రూట్, ముల్లంగి.తిగ జాతులు కాకర, బీర సొర. కొత్తిమీర, అన్ని రకాల పోషకాలను అందిస్తుంది. క్రిమి సంహారాల రసాయనాలతో పండించిన కూరగా యలు వద్దు పకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు ముద్దు కిచెన్ గార్డెన్ సాగు చేయడం వలన ఒక కుటుంబానికిసరిపడు కూరగాయలు ఎటువంటి ఖర్చులు లేకుండా పండించుకోవచ్చు పకృతి వ్యవసాయ సిబ్బంది. బండి తిరుమలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ వెంకటరమణ నాగజ్యోతి పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ కోసం కెమికల్ కంపెనీని మూసివేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: కాలుష్య నియంత్రణ కోసం కెమికల్ కంపెనీని తక్షణమే మూసివేయాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కొంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. కడప జిల్లా ముద్దనూరు మండలం పెద్ద దుద్యాల సమీపం లో ఫ్యాక్టరీ కి ఎదురుగా శుక్రవారం ఆయన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష పదార్థాలు కలిగిన కెమికల్స్ వల్ల కాలుష్యం విలయతాండవం చేస్తుందన్నారు. ఈ విషపూరిత కాలుష్యం వల్ల ఫ్యాక్టరీ చుట్టుపక్కల 15,కి. మీ మేరు గ్రామాల నీరు కలుషితమవుతుందన్నారు. ఈ కాలుష్యం వల్ల పచ్చటి పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆరోపించారు. పులివెందుల- ముద్దనూరు రహదారి మార్గం లో పెద్ద దుద్యాల సమీపంలో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారన్నారు. కంపెనీ ఏర్పాటుకు అధికారకంగా ఐదు ఎకరాలు కేటాయిస్తే దాని యజమాని అదనంగా మరో 20 ఎకరాలు ఆక్రమించారని ఆరోపించారు. గాలి నీరు కలుషి తం కావడం పట్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళి మనుగడతో పాటు పశుపక్షాది జీవరాసులు సైతం ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. అధికార యంత్రాంగం స్పందించి కలుషిత వాతావరణానికి కారణమవుతున్న ఫ్యాక్టరీని మూసివేయా లని, లేనిపక్షంలో ముమ్మందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో ఓబుళరెడ్డి సోమేశ్వర్ రెడ్డి,ముస్కిన్ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిని దర్శించుకుని విద్యుత్ శాఖ అధికారులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ఇంజనీరింగ్, భరణి కృష్ణ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బ్రహ్మంగారిని దర్శించుకున్నారు వీరికి పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి ప్రత్యేక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనకు బ్రహ్మంగారి కాలజ్ఞానం గురించి వేద పండితులు వివరించారు అనంతరం ఈశ్వర్ దేవి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేపట్టారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులాయప్ప అసిస్టెంట్ ఇంజనీర్ రవిశంకర్ రిటైర్డ్ ఫోరు మ్యాన్ శివ గంగయ్య పాల్గొన్నారు.

కడపలో కాల్ మనీ దందాలను అరికట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : జనాన్ని జలగల్లా పట్టిపీడిస్తున్న వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలను, కాల్ మనీ దందాలను వెంటనే కట్టడి చేయాలని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ కార్యాలయం హొచిమిన్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వివిధ కారణాల రీత్యా జీవన గమనం లో వస్తున్న ఆర్థిక అవసరాలకు ప్రైవేట్ వడ్డీ వ్యాపా రులను ఆశ్రయిస్తే అడ్డూ అదుపు లేని వడ్డీలతో వ్యాపారస్తులు పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. ఇష్టా రాజ్యంగా 3 రూపాయలు నుంచి 12 రూపాయల వరకు జనం అవసరాలను బట్టి వడ్డీ లాగుతూ జలగల్లా పట్టిపీడిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. డైలీ కలెక్షన్లు, వారం, నెలవారీ కలెక్షన్ల పేరుతో నడిపే వ్యాపారుల ఒత్తిళ్లకు తట్టుకోలేక అప్పులు తీసుకున్న వారు ఇళ్ళు వదిలి పారిపోయే పరిస్థితికి తీసుకొస్తున్నారన్నారు. కొందరు వ్యాపారులు ఇళ్ళను తాకట్టు పెట్టుకొని చివరికి దౌర్జన్యాలకు దిగి ఇళ్లను స్వాధీనం చేసుకుంటున్న సంఘటనల కూడా జరుగుతున్నాయన్నారు. చిన్నాచితక, తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు ఏరోజుకారోజు వ్యాపారం ముగించుకొని పూట గడుపుతున్న చాలామంది డైలీ ఫైనాన్స్ దోపిడీతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. చిరు ఉద్యో గుల ఏటీఎం కార్డులు తదితర డాక్యుమెంట్స్ ను దగ్గర పెట్టుకొని చాలా మంది వడ్డీ వ్యాపారస్తులు అధిక వడ్డీలతో దందా సాగిస్తున్నా రన్నారు. ఫైనాన్సు ,వడ్డీ, కుదువ వ్యాపా రం చేయాలంటే నిబంధనల ప్రకారం అనుమతులు పొందాలని, అలాంటి అనుమతులు లేకుండానే విచ్చల విడిగా కాల్ మనీ దందాలు సాగిస్తున్న వారి పట్ల పోలీసులు ఉక్కు పాదం మోపాలన్నారు. గురు వారం రాత్రి శివనాథ్ రెడ్డి ఆత్మ హత్యకు దారితీసిన వేధింపులు, దాడి కడప సంఘటనను విచారించి వడ్డీ వ్యాపారస్తుడైన మోహన్ రెడ్డి తదితరులపై తగు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. మరోమారు ఇలాంటి ఘట నలు జరగకుండా అధిక వడ్డీ వ్యాపారస్తులకు పోలీస్ స్టేషన్ల వారీగా కౌన్సిలింగ్ ఇచ్చి వడ్డీ వ్యాపారులకు కళ్లెం వేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు కేసీ బాదుల్లా, ఉద్దే మద్దిలేటి, టక్కోలి మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్ తదితరులున్నారు.

వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

(మొదటి పేజీ తరువాయి) ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఆసుపత్రిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు చాలా వరకు పేద వాళ్లు ఉంటారని వారిని ఆప్యాయతతో పలకరించి వైద్య సేవలం దించాల న్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి రోజు ఎంతమంది రోగులు వస్తున్నారు, ఆసుపత్రిలో ఏమేమి సమస్యలు ఉన్నాయి వంటి వివరాలను వైద్యాధికాలని అడిగి తెలుసుకున్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి సమ స్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులు పరిశీలన : పేదల ఆకలి తీర్చడానికి రాయచోటి పట్టణం పాత బస్టాండ్‌లో నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. పేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్‌లు ఉపయోగపడతాయని, త్వరలో ప్రారం భించి పేదవారి ఆకలి తీర్చడం రుగుతుందన్నారు.

క్రికెట్ స్టేడియం పరిశీలించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి: రాయచోటి పట్టణం దిగువ అబ్బ వరం పంచాయతీ నక్కవాండ్లపల్లె సమీపంలో నిర్మా ణం లో ఉన్న 32.62 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం పనులను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు, క్రికెట్ స్టేడియం పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. త్వరితగతులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.

ఎంఐజి లేఔట్ల పనులు త్వరితగతిని చేపట్టండి: జిల్లాలో మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మిస్తున్న ఎంఐజి లేఔట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులు ఆదేశించారు. దిగువ అబ్బవరం దగ్గర నిర్మిస్తున్న ఎంఐజి లేఔట్లకు సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ల రోడ్ నిర్మాణం వంటి పనులు ఆయన పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

.. ఆధునీకరణ పనులు

(మొదటి పేజీ తరువాయి) 2025 సంవత్సరం చివరి నాటికి పూర్తి కానున్నాయి. ప్రయాణీకుల నిరీక్షణ, విశ్రాంతి గదులు ఆధునీకరించ నున్నారు. ప్రస్తుతం ఎర్రగుంట్ల వైపు వెళ్లే మార్గంలో ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి వుండగా, రాజంపేట మార్గం వైపు మరొక ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. గ్రానెట్స్ తో చేపడుతున్న ఈపనులు వాటర్ ఫెడస్టల్స్ నిర్మిస్తున్నారు. నిర్మించను న్నారు. అక్కడ ఎస్కలేటర్ తో పాటు మూడు ప్లాట్ ఫాంల వైపు వెళ్లేందు కు లిఫ్ట్ సౌకర్యం కల్పిస్తారు. రైళ్ల రాకపోకలు తెలియజేసేలా డిజిటల్ బోర్డులు, మెరుగైన లైటింగ్ లను ఏర్పాటు చేయనున్నారు. మొదటి, రెండో, మూడో ప్లాట్ ఫాంలలో ప్రయాణీకులకు ఎండ, వానల నుంచి రక్షణగా సీ.ఓ.పి(షెల్టర్) లను నిర్మించనున్నారు. ప్రస్తుతం 2వ ప్లాట్ ఫాంలోచేపట్టిన సి.ఓ.పి షెల్టర్ పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి. చేపట్టిన ఆధునీకరణ పనులన్ని ఈ పనులన్ని 2025 చివరి నాటికి పూర్తి కానున్నాయి.

ప్రయాణీకులు సహకరించాలి: రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎ.జనార్ధన్‌నాయుడు : రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణ పనులు జరుగుతు న్నందు వలన రైలు ప్రయాణీకులకు కొంచెం అసౌకర్యం గా ఉంటుందని కానీ ఇవి ప్రజల కోసం చేసే పనులు కాబట్టి రైల్వే ప్రయాణికులు కూడా అధికారులకు సహకరిస్తే పనులు మరింత వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటాయి. ప్రయాణీకుల సహకారం ప్రస్తుతం ఎంతో అవసరం.

4న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గాలివీడు: ఆగష్టు 4 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ పి.డి శ్రీనువాసులు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ పద్మావతమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా క్రీడా,రవాణా, యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి ఎంపీటీసీలు,సర్పంచ్ లు, జడ్పీటీసీ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు. అంతేగాక వైద్య,ఆరోగ్య, గృహ,విద్య,వ్యవసాయం,విద్యుత్,ఉపాధి,ఆర్ అండ్ బి,అగ్రికల్చర్ తదితర శాఖల పనితీరు, పురోగతికి సంబంధించిన దస్త్రాలతో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ కంటి చూపే ప్రధానం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి విద్యార్థికి కంటి చూపే ప్రధానమని నేత్ర అధికారి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి చూపు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అందుకోవాలి అంటే కంటి చూపు ప్రధానం అని, కావున తలనొప్పి, కంటి నుండి నీరు కారడం, చూపు సరిగా కనిపించకపోవడం లాంటి సమస్యలు ఉంటే వెంటనే దగ్గర లోని కంటి వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భం గా దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షు లు రాజు, ఏఎన్ఎం శైలజ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలే బిడ్డకు శ్రేయస్కరం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని దిరసవంచ పంచాయతీలోని రాజుపేట గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఐసిడియస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను చేపట్టడం జరిగిందని అంగన్వాడి సూపర్వైజర్ ప్రత్యూష పేర్కొన్నారు. అందులో భాగంగానే తల్లిపాల వారోత్సవాలు రాజుపేట గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లులకు గర్భవతులకు బాలింతలకు తల్లిపాల వారోత్సవాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు గర్భవతులు బాలింతలు, పాల్గొన్నారు.

ఘనంగా బళ్లారి రాఘవ జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహా ర విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల శుక్రవారంబళ్లారి రాఘవ జయంతి 'వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, అధ్యాపకులు, విద్యార్థు లు రాఘవ రాఘవ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు బళ్లారి రాఘవ జీవిత చరిత్ర గురించి డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ తన సమయాన్ని, సంపద ను నాటకరంగ పురోగతికి వెచ్చించిన త్యాగధనుడన్నా రు. కళ..సమాజంలో మార్పు కోసం ఉపయోగపడాలి అని అనుకునేవారు. అయన వృత్తి, ప్రవృత్తుల్లో ఉన్నతంగా రాణించారని తెలిపారు. రాఘవ సేవలకు గుర్తుగా అయన పేరుతో స్టాంపును విడుదల చేసారని అయన జీవిత చరిత్ర గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ గారు, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత, అధ్యాపకులు అరుణ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-తొండూరు: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమణమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం తొండూరు లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అలాగే రక్షణ కవచం అంతకంటే ఎక్కువ సంవత్సరాలు తల్లి పాలు పోషణ పిల్లలలో మెదడు అభివృద్ధి చెందడానికి ఏడాది వయస్సు లేదా అని పుట్టిన ఒక గంటలోపు తల్లిపాలను అందించడన్న మొదటి ఆరు నెలలు ప్రత్యేకంగా తల్లి పాలు ఇవ్వడం, రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడంతోపాటు సురక్షితమైన పోషకాహారాన్ని పరిచయం చేయడంపై అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహించార్ను ఇన్ఫెక్షన్లు పోషకాహార లోపానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన రక్షణ కవచాన్ని అందించడానికి,పిల్లలలో మెదడు అభివృద్ధిని పెంచడానికి ఏడాది వయసు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు తల్లిపాల పోషణ అవసరమని ఆమె అన్నార్ను ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని తొండూరు మండల పరిధిలోని అగడూరు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ రవణమ్మ ప్రారంభించార్ను ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ హెల్త్ ఆఫీసర్ నందీశ్వర రెడ్డి ఏఎన్ఎం లక్ష్మిదేవి అంగన్వాడీ టీచర్లు ఉష మల్లికా ఆయా రామాంజనమ్మ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

విశాలాంధ్ర-రామాపురం : బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ వై పద్మావతి అన్నారు. మండలంలోని శుద్ధ మల్ల పంచాయతీ ఎర్రం రెడ్డి గారి పల్లె లో శుక్రవారం అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ బిడ్డకు పుట్టిన మొదట గంటలోనే తల్లిపాలు బిడ్డకు పట్టడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. బిడ్డకు తల్లులు ఏ విధంగా పాలు పట్టాలి అనే విషయంపై గర్భవతులకు బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు.ప్రతి ఏడాది ఆగస్టు ఒకటో తేదీ ఏడో తేదీ మొదటి వారంలో ప్రతి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు. తల్లులు పుట్టిన బిడ్డ పైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు హుస్సేన్ మ్మ. తలసమ్మ .పద్మజ రాణి. సుజాత రెడ్డి. గువ్వల చెరువు సెక్టర్ లోనే అంగన్వాడి టీచర్లు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

పేట్రేగుతున్న కుక్కల దాడులు

బెంబేలెత్తిపోతున్న చిన్నారులు

విశాలాంధ్ర-గాలివీడు: కుక్కల బెడదతో ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది.గాలివీడు పట్టణంలోని ప్రధాన రహదారుల పక్కనే కోళ్ల వ్యర్థాలను వేయడంతో వీటిని తినేందుకు అలవాటుపడిన ఊర కుక్కలు జనాలపై విజృంభిస్తు న్నాయి. రోడ్లవెంట వెళ్లే పాదచారులు,ద్విచక్ర వాహనదారులపై విరుచుకు పడుతూ దాడులు చేస్తున్నా యి.ఈ సంఘటనల్లో పలువురు గాయపడి ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇటీవల కుక్కల దాడులో పలువురు గాయాల పాలయ్యారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో డివైడర్లపై వ్యర్థ పదార్థాలను కుప్పలు తెప్పలుగా వేస్తుండటంతో వాటి కోసం కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయి. దీంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు.చికెన్ అమ్మకాల్లో భాగంగా కొన్ని వ్యర్థాలను దుకాణాలు పక్కనే పడేస్తు న్నారు.మరి కొన్ని వ్యర్థాలు,కోడి ఈకలు మొత్తం కలిపి పట్టణం వెలుపల పడేస్తున్నారు. పట్టణంలో దాదాపుగా వందకుపైగా కుక్కలు బస్టాండు, గేటు, హైస్కూల్ ప్రాంతాల్లో ఈ వ్యర్థాలను తినేందుకు అలవాటు పడ్డాయి.కుక్కలు గుంపులుగా సంచరిస్తుం టాయి. ఈక్రమంలో అటు వైపు వెళ్లే పాదచారులపైన దాడికి దిగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి 9 గంటల తరువాత రోడ్లపై ద్విచక్ర వాహనాలు, పాదాచారులు సంచరిస్తే చాలు కుక్కలు దాడులతో హడలెత్తి పోతు న్నారు. ద్విచక్ర వాహన దారులను చాలా దూరం వరకు వెంబడిస్తూ దాడుల కు పాల్పడుతున్నాయి. ఈ సంఘటనల్లో పలువురు గాయాల పాలవుతున్నారు.

హడలెత్తిపోతున్న జనం: విధుల్లో గుంపులుగా వీధికుక్కలు,పిచ్చికుక్కలు సంచరిస్తుండడంతో జనం హడలెత్తి పోతున్నారు.ఒంటరిగా వెళ్లేవారిపై దాడులకు పాల్పడుతున్నాయి. చిన్నారులు ఒంటిరిగా కనిపిస్తే కుక్కలు ముకుమ్మడిగా దాడులు చేస్తున్నాయి. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు, ట్యూషన్ల కు వెళ్లే పిల్లలపై కుక్కలు దాడులు చేస్తుండటం గమనార్హం. వీధికుక్కలు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి.ఎంత మంది గాయాలతో కుక్కల బారిన పడినా నియంత్రణకు చర్యలు తీసుకోలేదని ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయి.

వైవియు నీటిపారుదల శాఖ ఎంఓయు ఒప్పందం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఎర్త్ సైన్స్ భాగమును విభాగము యోగి వేమన సాంకేతిక కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం తో ప్రభుత్వ నీటిపారుదల శాఖ కడప మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫె సర్ ఎస్ రఘునాథరెడ్డి మరియు కడప నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) ఎస్ .మల్లికార్జున రెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి వాటిని పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో ఆధునిక జియో స్పేషియల్ సాంకేతిక వనరులు, అలానే మానవ వనరుల పరస్పర వినియో గం చేసుకోవడానికి పరస్పరం అంగీకరించారు నీటిపారు దల శాఖ కడప వారికి కావాల్సిన జియో స్పేషియల్ మోడలింగ్, డ్యాములు, కాలువల అలైన్మెంట్ నిర్ధారణకు కావలసిన విధానము మీద అవగాహన మరియు సాంకేతిక శిక్షణల ద్వారా సేవలను,ఆధునిక సాంకేతికతను వినియోగించడంలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఎర్త్ సైన్స్ సహకరిస్తుంది. విశ్వవిద్యాలయ విద్యార్థులకు నీటిపారుదల శాఖ లైవ్ ప్రాజెక్టులలో ఆ శాఖ ఇంజనీర్ల ద్వారా ఎక్స్‌పోజర్ లభిస్తుంది. అలానే నీటిపారుదల శాఖ కు అనవసరమైన సాంకేతిక పరీక్షలు ప్రొద్దుటూరు ఇంజనీరింగ్ కాలేజి సివిల్ ఇంజనీరింగ్ విభాగము నిర్వహించి సహక రిస్తుంది. ఎర్త్ సైన్స్ వినియోగిస్తున్న 3 డి మోడలింగ్ అనే సాంకేతికత సహకారం ద్వార నీటిపారుదల శాఖకు, సమయం ఆదాతో పాటు అదనపు ఖర్చులు, మానవ వనరులు తగ్గించడం జరగనుందని ఎర్త్ సైన్స్ ఆచార్యులు తుమ్మలకుంట శివ తెలిపారు. వైవీయూ సాంకేతికత తో డ్యాం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయడం, వాతావరణ వివరాలు మరియు నీటి నిల్వల ఆవిరి శాతం గుర్తించి వారికి అందజేస్తా మన్నారు. రాయల సీమ లో నీటిపారుదల శాఖ విశ్వవిద్యాలయంతో చేసుకున్న తొలి ఒప్పందంమని ఆ శాఖ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రములో నీటిపారు దల శాఖ ఎస్ఈఓ. శారద, డి.వెంకట్రామయ్య, ఈఈయు. రమేష్, డి.ఈ.ఈ హబీబుల్లా, వైవీయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య జయరామిరెడ్డి, ఎర్త్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు.

జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం

విశాలాంధ్ర-రాజంపేట: జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమని మండల విద్యాశాఖ అధికారి -2 సుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వైబిఎన్ పల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గేని పెంచలయ్య ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన పి.శివాజీ మరియు మధు ల ఆర్థిక సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి సుబ్బారాయుడు పాల్గొని వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా, నగరాల పట్టణీకరణతో రోజురోజుకు పచ్చద నం తగ్గిపోతోందని ఆవేదన చెందా రు. మొక్కలు విరివిగా నాటడం వలన ప్రాణ వాయువు స్థాయి పెరిగడమే కాక సకాలంలో వర్షాలు కురుస్తాయని వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఇదే ని పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వృక్ష సంపదను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం మొక్కలు వితరణ చేసిన శివాజీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతు గుంట నాగేశ్వరరావు, నవీన్, ఉపాధ్యాయిని పూర్ణిమ, అంగన్వాడీ కార్యకర్త కవిత, కల్పన, ఎం.ఎల్.హెచ్.పి సంధ్య, ఆదిలక్ష్మి, పాఠశాల ఆయా రుక్మిణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-రాయచోటి : వీరబల్లి మండలం ఓది వీడు యర్రంరాజుపల్లి ప్రభుత్వ పాఠశాల హిందీ ఉపాధ్యా యుడు నాసిర్ హుస్సేన్ ఆత్మహత్య చేసుకున్నారు. కుటుం బ కలహాల తోనే ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించిన పోలీసులు. నాలుగు పేజీల సూసైడ్ నోట్ రాసినట్లు తెలిపారు. సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

... మూసివేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి) సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ భయంకరమైన దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపు తున్న పరిశ్రమ యాజమాన్యంపై ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ధనార్జనే ధ్యేయంగా ఇలాంటి పరిశ్రమలను నెలకొల్పడం దురదృష్టకరమన్నారు. పరిశ్రమ ఇలాగే కొనసాగితే దుష్పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమను మూసివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించు కోకపోవడం దారుణమన్నారు. గాలి, నీరు భూమిని కలుషితం చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే అధికారం ఎవరిచ్చారని మండిపడ్డారు. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి విడనాడి ప్రజల డిమాండ్‌ను ఆమోదించాలని సుబ్బారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, నాగేంద్ర, ప్రతాప్, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైవీయులో వలంటీర్ల శ్రమదానం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం యూనిట్ - 9 పోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విభాగ వాలంటీర్లు సేవా కార్యక్రమం నిర్వహించారు. గురుకులం వాణిజ్య విభాగం నుంచి విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వరకు కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగించి, ప్రధాన రహదారి గుంతలను మట్టితో పూడ్చారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డా.పి. క్రిష్ణయ్య, బి. సుశీల్ కుమార్, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయిన

కంబాల రాజశేఖర్, తండ్రి కె. వెంకట రమణ, నివాసం: ఇంటి నెంబరు. 3-147-3-17, అయోధ్య నగర్, బికె పల్లి, మదనపల్లి టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా. నేను మదనపల్లిలోని ఆర్టీసీ బస్టాండు దగ్గర జిరాక్స్ షాప్‌లో జిరాక్సు చేసుకుని వచ్చుచుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. పాస్ పోర్టు నెంబరు: T3245473.ఈ పాస్‌పోర్టు ఎవ్వరి కైనా దొరికిన యడల క్రింది ఫోన్ నెంబరుకు గానీ పై అడ్రస్‌కుగానీ తెలుపగలరు. అట్లు తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఫోన్ నెంబరు: 97018 70353

రాజోలు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : రైతుల కల రాజోలి నిర్మాణం రాజోలి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తానని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలియజేశారు.రాజోలు నుండి కేసీ కెనాల్కు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ 92,000 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణానికి సాగునీటిని అందించే ప్రాజెక్టు రాజోలు అన్నారు.9980 ఎకరాల భూసేకరణ జరపాలి 1380 కోట్లతో టెండర్లు పూర్తి అయ్యాయి అన్నారు. రాజోలి ఆనకట్ట కేసీ కెనాల్ కింద 51, 268 ఎకరాలకు సాగు నీరు అందిస్తుంది.టెండర్ పేరు చెప్పి వైసిపి ప్రభుత్వం నాయకులు ఇసుకను అముకున్నారు. ఎమ్మెల్యే గా గెలవడం కేసీ కాలువకు నీరు వదలడం అదృష్టంగా భావిస్తున్నాను.జపాన్ నుండి నిధులు తీసుకొని వచ్చే కేసి కాలువను ఆధునికరించిన వ్యక్తి చంద్రబాబు అని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జగన్లు శిలాఫలకాలకే రాజోలు అనుకట్ట నిర్మాణం పరిమితమైం ది అన్నారు. రైతులకు రాజోలు ఆనకట్ట నిర్మించి ఇవ్వడమే ఆశయం అలగనూరు రిజర్వాయర్ను సైతం పునరుద్ధరిస్తామన్నారు.

పర్యావరణంపై డ్రాయింగ్ కాంపిటీషన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రాజారెడ్డి వీధిలోని నారాయణ స్కూల్స్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పై భాగంగా డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించడం ఈ కార్యక్రమంలో ఏజిఎం చెన్న కేశవ రాజు మాట్లాడుతూ నగర వనంలో విద్యార్థులు లను స్కూల్ బస్సులో తీసుకువెళ్లి అక్కడ ప్రశాంత వాతా వరణంలో పర్యావరణ పరిరక్షణ యొక్క మేలుకవలు, మరియు ప్రకృతి ప్రసాదించిన మొక్కలు యొక్క ఆవశ్యాక తను విద్యార్థులకు వివరిం చారు, అలాగే డ్రాయింగ్, పెయింటింగ్ లలో గెలుపొం దిన విజేతలకు మెమెంటో సర్టిఫికెట్ ప్రదానం చేసారు.ఈ కార్యక్రమం లో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్, చంద్ర శేఖర్, స్కాళ్లుల్స్ సంతోష్, సోనియా, ఏ.ఓ హేమంత్ రెడ్డి ఏ డి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎండిపోయిన మినుము పంటను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చదిపిరాళ్ల పుట్లం పల్లె .సంబటూరు గ్రామాలలోని మినుము వరి తదితర పంటలను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి జిల్లాస్థాయి అధికారులతో కలిసి పంటల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఆయా పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలో నష్టపోయిన రైతుకు తప్పనిసరిగా ప్రభుత్వం సహాయం అందిస్తుందని ఆయన అన్నారు. కమలాపురం వల్లూరు మండలాలలో ఖరీఫ్ సీజన్లో దాదాపు 5వేల ఎకరాల్లో వేసిన మినుము పంట సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మినుము పంట మరియు ఇతర పంటలు ఎండిపోవడం జరుగుతుంది అని ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో. జెడి నాగేశ్వరరావు , చాపాడు ప్రభాకర్ రెడ్డి తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, ఏ డి ఏ నరసింహారెడ్డి మండల వ్యవసాయ అధికారులు సరస్వతి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సూపర్వైజర్ శ్రీనివాసులురెడ్డిపై విచారణ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు వంద పడక ల ప్రభుత్వ ఆసుపత్రి నందు పారిశుద్ధ్య కార్మికురాలు పనిచేయకుండా పనిచేసినట్లు చూపించి వేతనం దండుకున్న పారిశుద్ధ్య కార్మికుల సూపర్వైజర్ జి. శ్రీనివాసులు రెడ్డి పై జులై 29న సోమవారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ఫిర్యాదు చేయడంతో దానికి కలెక్టర్ శ్రీధర్ స్పందించి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు జరిగిన సంఘటనపై సూపర్వైజర్ శ్రీనివాసులు రెడ్డి అవినీతిపై విచారణ చేయవలసిందిగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డేవిడ్ సుకుమార్ గారిని ఆదేశించారు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ నెల ఆగష్టు 1వతేదిన పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి అన్నమయ్య జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ డేవిడ్ సుకుమార్ వారి బృందంవిచారణలో భాగంగా ఆసుపత్రిని సందర్శించి ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం 5: 30 గంటల వరకు పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టిక పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులను, నర్సింగ్ గ్రేడ్ సిబ్బందిని విడివిడిగా విచారించారు. విచా రణ లో భాగంగా జి. అనిత జి. అమరావతి పనిలో భాగస్వామ్యం కాలేదని, హాజరు పట్టికలో అవకతవకలు ఉన్నట్లు గుర్తించామని విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కి సమర్పించి వారి ఆదేశాలను అనుసరించి సూపర్వైజర్ శ్రీనివాసులరెడ్డిపై చర్యలు ఉంటాయని విచారణ అధికారులు డేవిడ్ సుకుమార్, వెంకట శివ లు భారతీయ అంబేద్కర్ సేన నాయకులకు తెలియజేశారని బాస్ జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఎస్సీ సంఘాల నాయకులు ముల్లంగి కృష్ణయ్య, జి. రవీంద్ర పారిశుద్ధ్య కార్మికుల సూపర్వైజర్ జి .శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చేసిన చట్టమే వర్గీకరణ సహకారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తొలి సారి ముఖ్యమంత్రి అయిన కొత్తలోనే చంద్రబాబు నాయుడు వర్గీకరణ అంశంపై దృష్టి సారించి దీనిపై పరిశీలనకు రిటైర్డ్ జస్టిస్ పి.రామచంద్ర రాజు ఆధ్వర్యంలో కమీషనర్ను నియమిం చారని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు చాపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28.05.1995లోనే కమిటి నివేదికను సమర్పించిందని, కమిటీ నివేదికపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసి షెడ్యూల్డ్ కులా లకు ఉన్న 15శాతం రిజర్వేషన్ను ఏబీసీడీలుగా వర్గీకరిస్తూ 06-06-1997న జీవో నెంబర్ జారీ చేశారనితెలిపారు. దీని ప్రకారం మాదిక సామాజిక వర్గాన్ని షెడ్యూల్డ్ కులాలలో రెండవ వెనుకబడిన కులాలుగా గుర్తించారని, నాడు సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందంటే 30సంవత్సరాల క్రితమే షెడ్యూల్ కులాలలో వెనుకబడిన ఉప కులాలు ఉన్నాయని ఆలోచించిన వ్యక్తి మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. సుప్రీంకోర్టు తర్వాత లక్షల మంది మాదిగలతో పాటు 59ఉప కులాలకు కూడ న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన అనుభవానికి ఈ వర్గీకరణ ఒక నిదర్శణమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అన్నారు.

పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్లు

ఆగస్టు 15 నాటికి అందుబాటులోకి తెచ్చేలా కార్యాచరణ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పేదలు, అనాథలకు కడుపునిండా అన్నం పెట్టి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు పునర్దరణ దిశగా అడుగులు పడుతున్నాయి. రూ. 5కే భోజనం, అల్పాహారం అందించిన కేంద్రాలు తెరుచుకు నేందుకు అధికారులు శరవేగంగా చర్యలు చేపడుతున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీటిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మూసేసి సామాన్యుడు పొట్ట కొట్టింది. అన్న క్యాంటీన్ భవనాలు కొన్నిటిని సచివాలయాలుగా మార్చేసింది. మరికొన్నిటిని మీరు ఉపయోగంగా వదిలేసింది. అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను తెరుస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఆగష్టు 15 నాటికి వీటిని పునః ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుంది. జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా అన్న క్యాంటీన్ ను గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్ ను 19,20 వార్డు సచివాలయ ముగా మార్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో అన్న క్యాంటీన్ పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. అన్న క్యాంటీ న్ భవనముకు అనేక చేర్పులు మార్పులు చేయడంతో రూ.4.50 లక్షలతో అవసరమైన పనులు చేస్తున్నామన్నారు. జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అన్న కాంటిన్ భవనాన్ని పరిశీలించారు.

అన్న క్యాంటీన్ పునర్దరణ ఎంతో సంతోషరం-గజ్జల గోవింద్. టిడిపి నాయి బ్రాహ్మణ సంఘం పార్లమెంట్ అధ్యక్షులు.

ఇపుడు ఎవరైనా బయట తినాలనుకుంటే దాని ధర దాదాపు రూ.150 అవుతుం ది. అదే బోజనం అన్న క్యాంటీన్ లో రూ.5కే పేదవారికి అందిస్తాం. పేదవారికి ఎంత ఆనందమిస్తుందో వర్ణనాతీ తం. ఇలాంటి ఎన్నో మంచి పనులు మా టీడీపీ ప్రభుత్వం చేస్తుంది.పోయిన ప్రభుత్వం మూర్ఖత్వంతో, అహంభావంతో వీటిని తీసి పేద ప్రజలు కడుపు కొట్టింది.ప్రజల కడుపు కొట్టినందుకు ప్రజలు బుద్ధి చెప్పరు. వీటిని మళ్లీ ప్రారంభించినందుకు ఎమ్మెల్యే ఆదినారాయణ, జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి కు ధన్యవాదాలు.

నిరుపేదలకు ఎంతో ఆసరా- వంగల అవినాష్ రెడ్డి, జంగాలపల్లె, పెద్దముడియం మండలం:

అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం అభినందనీయం. బయటకు వెళ్లి అల్పాహారం చేస్తే కనీసం ఖర్చు అవుతుంది. అదే అన్నా క్యాంటీన్లో అయితే కేవలం రూ. 5 కే భోజనం అందిస్తారు. దీనివల్ల ఎంతో మంది పేదలకు కడుపు నిండుతుంది. కూటమి ప్రభుత్వంలో పేదవాళ్ల పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఇక తలెత్తదు.

బండమీద పల్లెకు నీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పూలికుంట గ్రామం బండమీద పల్లెలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో ఆయన సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి సారథ్యంలో శుక్రవారం బోర్ వేయడంతో తాగునీటి సమస్య పరిష్కారం అయిందని సర్పంచ్ పార్థసారథి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా బండ మీద పల్లెలో త్రాగునీటి సమస్య నెలకొందని వెంటనే మంత్రి చొరవతో త్రాగు నీరు సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తొందరలో బోరెడ్డి గారి పల్లెలో కూడా బోర్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండారెడ్డి, టిడిపి నాయకుల హరినాథ్ రెడ్డి,నాగేశ్వర రావు, రామంజుల రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గోపాలయ్య, వీరాంజనేయులు, ఆంజ నేయులు, బాలాజీ, లక్ష్మి రెడ్డి, యువ గళం సభ్యులు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేస్తే ఆందోళన చేస్తాం

విశాలాంధ్ర-కొండాపురం: ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు రావడంతో మాల సంఘాలు ఆందోళన చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్కు మాల మహానాడు మండల నాయకుడు మనోహర్ బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిన తరువాత ఓటు బ్యాంక్ రాజకీయం కోసం సమాజంలో అన్న దమ్ముల మాదిరి కలిసి మెలిసి జీవిస్తున్న మాల-మాదిగ సోదరుల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపణలు చేశారు. 2005వ సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని ఇది రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకం అని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆ తీర్పునకు భంగం కలిగే విధంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ నేతృత్వంలో 7గురు ధర్మాసనం తీర్పు ఇవ్వడంతో మా మధ్య విభేదాలతో పాటు అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపడితే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయంతు, రంజిత్, అరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర - మైదుకూరు : వనిపెంట అటవీ రేంజ్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 63 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని అటవీ అధికారి ప్రణీత్ రావు తెలిపారు. డీఎస్ఓ ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో ఈ దాడులు నిర్వహించామని చెప్పారు. అక్రమంగా తరలించేందుకు ఎర్రచందనం సిద్ధం చేస్తున్న ముగ్గురు కూలీలను అరెస్టు చేశామని చెప్పారు. ఈ దాడిలో డీఆర్వో అన్వర్ హుస్సేన్, అటవీ బీట్ అధికారులు ఈశ్వరమ్మ, సురేంద్ర, గంగాధర్ పాల్గొన్నారు.

ఘనంగా రుద్ర హోమం, శివ పార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి రోజున ఉదయం రుద్ర హెూమం, సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, ఆరుద్ర నక్షత్రం రోజున మృత్యుంజయ హెూమంలతో పాటు ఆషాఢ మాస చివరి శుక్రవారం ఒకే సారి రావడం జరిగిందని ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు తెలిపారు. ప్రాత: కాలము నుండి స్వామి వారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు జరుగుచూ అద్భుతంగా అమ్మవారికి విశేశ అలంకారము ఉదయం 6గంటలకు గోపూజ, గణపతి నవగ్రహ మృత్యుంజయ రుద్ర మహా హెూమములు, సాయంత్రం 5గంటలకు శివ పార్వతుల కళ్యాణం జరిగాయి. మాస శివరాత్రి రోజున రుద్రహెూమం, సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, అరుద్ర నక్షతం, శివుని నక్షత్రం కావున ఆ రోజున మృత్యుంజయ హెూమములు దేవాలయం జరిగాయి. ఈ రెండు కలిసి రావడం చాలా అరుదు అని కొన్ని వందల సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటిది కావున వందలాది భక్తాదులు వచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సహాయ కమీషనర్ శంకర్ బాలాజి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

తల్లి పాలపై అవగాహన

విశాలాంధ్ర - సుండుపల్లె : రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని రాయవరం అంగ న్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోచ్చావాలా సందర్భంగా అవగాహనా సదస్సు మరియు ర్యాలీ నిర్వహించబడినది. డాక్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడు తూ తల్లి పాల ప్రాధాన్యత గురుంచి తల్లులకు వివరిస్తూ కాన్పు అయినా వెంటనే 1గంట లోపు తల్లి పాలు పట్టాలి. ఇందు వ్యాధినిరోధక శక్తి ఉంటుంది, మొదటి 6నెలలు తల్లీ పాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం, న్యూమోనియా మరియు అతిసరే వ్యాధి నుండి కాపాడుతుంది. తల్లి పాలు మేధస్సు పెంచు తుంది. ముర్రు పాలు అమృతం లాంటిది పోసక విలువలు ఉంటాయి బిడ్డను అనేక రోగాల నుండి కాపాడుతుంది. తల్లి పాలు బిడ్డకు శ్రీరామ రక్షా. ఈ ప్రోగ్రాము నందు ఎంపీహెచ్వో వీరనారాయణ సూపెర్వైసర్ ఎల్లమ్మ సర్పంచ్ షరీఫ్ అంగన్వాడీ సూపెర్వైసోర్ ఎం. సుశీల, మహిళా పోలీస్ బి. మరియమ్మ, నాగభూషణమ్మ హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ అంగన్వాడీలు,ఆశాలు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - మైలవరం : రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యపడు తుందని జమ్మలమడుగు టీడీపి ఇంచార్జి భూపేష్ రెడ్డి, సూర్యాపేద్దిరాజు, కొండయ్య, బాలరాజు, పాపి రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని దన్నవాడ గ్రామంలో మౌలాలి స్వామి జెండ పండుగ ను ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు బాలవేంకట గోవింద్ యాదవ్, సూర్య పెద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్, స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా భూపేష్, సూర్య పెద్దిరాజు, కొండయ్య, పాపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే పెన్షన్ 4000 వేలకు పెంచడం జరిగిం దని అన్నారు.త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపి నేతలు వేంపలకు బాలరాజు యాదవ్, అల్లంరాజు గంగాధర్, పాపిరెడ్డి బ్రదర్స్, నిలికంఠ రెడ్డి, మాజీ సర్పంచ్ అన్నెబోయిన రామ గోవింద్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - సుండుపల్లె : గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిపిఓ ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని భాగంపల్లి,సుండుపల్లె గ్రామపంచాయతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించారు. గ్రామాలలో తడి పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుల్లో నిలువ ఉంచాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్మికులు పారిశుధ్య పనులు నిర్వహించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. మురికి కుంటలు, డ్రైనేజీల వద్ద శానిటేషన్ చేపట్టాలన్నారు. అనంతరం సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సురేష్ బాబు, రిసోర్స్ పర్సన్ రామ్మోహన్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు బస్టాండ్‌లోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు కావస్తున్న ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లోనికి రాకుండా అలాగే వెళ్ళిపో తున్నాయని బస్సులను బస్టాండ్ లోకి మళ్లించాలని బిజెపి సీని యర్ నేత కృష్ణ శుక్రవారం రాష్ట్ర రవాణా, క్రీడల యువ జన శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తులు చేయిం చారని, అందులో మరుగుదొడ్లు చుట్టూ ప్రహరీ గోడ, ప్రయాణి కులకు వసతులు కల్పించి బస్సులను బస్టాండ్ లోపలికి వచ్చేట ట్లు చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నా రు. లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో ఎండకు, వర్షానికి తడుస్తూ బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని ఆర్టీసీ బస్టాండ్‌లో వసతులు ఏర్పాటు చేసి బస్సులను బస్టాండ్ కు మళ్ళీం చాలని మంత్రిని కోరారు. అంతే కాకుండా ప్రొద్దుటూరు నుంచి లక్కిరెడ్డిపల్లి మీదుగా బెంగ ళూరుకు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరా మని ఆయన తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జయ చంద్ర నాయుడు పాల్గొన్నారు

చేనేతకు ప్రపంచస్థాయి గుర్తింపును తీసుకొస్తాం

(మొదటి పేజీ తరువాయి) కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం చేనేత, జౌళి శాఖ ద్వారా.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మగ్గాలనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న జిల్లా చేనేత వృత్తిదారులను ఆదుకునేందుకు, చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి దాదాపు 3000 మందికి ఉపాధి అవకాశాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని మైలవరం మండల పరిధిలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తోందన్నారు. 2005-06 ఆర్థిక సంవత్సరంలో 68.18 ఎకరాల్లో 118 ప్లాట్లతో ఈ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు నాంది పలకడం జరిగిందని ప్రస్తుతం ఆ సంఖ్య 124 కు చేరిందన్నారు. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం రూ. 5.99 కోట్లు , రాష్ట్ర ప్రభుత్వం 1.39 కోట్లు కలిపి మొత్తం రూ. 7.38 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రూ. 3.85 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. కాగా ల్యాండ్ డెవెలప్మెంట్, రోడ్లు, భవనాల నిర్మాణం, క్లినిక్, క్యాంటీన్, పవర్, వాటర్ సప్లై.. తదితర అభివృద్ధి మౌలిక సదుపాయాల పనులకు రూ. 2.78 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ టెక్స్ టైల్ పార్కులో యూనిట్ల స్థాపన కోసం ప్రస్తుతం మొత్తం 124 ప్లాట్లు కేటాయించడం జరిగిందని.. ఇప్పటికే 43 మంది దరఖాస్తు చేసుకొని ప్లాట్లు సొంతం చేసుకోగా.. ఇంకా 81 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అందుబాటులో ఉన్న ప్లాట్లను దక్కించుకునేందుకు పారదర్శకంగా లాటరీ పద్ధతిని అమలు చేయడం జరుగుతుందన్నారు. టెక్స్ టైల్స్ పార్కులో ఇప్పటికే అన్ని రకాల మౌలిక సదుపాయాలను సమకూర్చడం జరిగిందన్నారు. వారి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాలుగా కార్మికులకు రాయితీలు ఇస్తోందని.. వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆర్ఎం లక్ష్మి తులసి రుణ సదుపాయం గురించి వివరించారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన పలు రకాల వస్త్రాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి ప్రాశస్త్యాన్ని వివరించారు. జిల్లాలో ఉత్పత్తవుతున్న చేనేత వస్త్రాలను చూసిన జిల్లా కలెక్టర్ మంత్రముగ్దులై... ఇంతటి కళను జిల్లాకే పరిమితం చేయడం.. కాదని, ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, ఏపీ ఐఐసి డిప్యూటీ జెడ్ఎం కమలాకర్, యూనియన్ బ్యాంకు ఆర్ఎం లక్ష్మి తులసి, సంబంధిత అధికారులు, జిల్లా చేనేత జౌలుశాఖ అధికారులు, చేనేత సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో చట్టబద్ధ కల్పించాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వర్గీకరణను పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణపై సుప్రింకోర్టు తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. ఈ సంధర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగల ఉప కులాలు పోరాట ఫలితమే ఈ వర్గీకరణ తీర్పుకు నాంది అన్నారు. ఆంధ్రప్రదేష లో చంద్రబాబు, అటు తెలంగాణ లో రేవంత్‌రెడ్డిలు సుప్రింకోర్టు తీర్పుకు స్వాగిస్తూ వర్గీకరణ చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉషా మెహ్రా కమీషన్ నివేదికలను పరిగణలోకి తీసుకొని వర్గీకరణను పార్లమెంట్ లో చట్టభద్రత కల్పించాలని ఈ దిశగా కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు చొరవ తీసుకోవాలని కోరారు. వర్గీకరణ పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేది ఢిల్లీలో చేపట్టే ఉద్యమంలో పెద్దఎత్తున మాదిగ ఉపకులాలకు చెందిన సోదర సోదరీమణులు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ స్వామి, జిల్లా అధ్యక్షులు రాజేష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటమ్మ, సుబ్బరాయుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటానికి దక్కిన ఫలితం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు చేపట్టిన అలుపెరగని పోరాటానికి ఫలితం దక్కిందని మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొమరాల రాజశేఖర్ కొనియాడారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పుపై కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టౌన్ లో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందన్నారు. ఈ కార్యక్రమంలో కుంచం హరిబాబు, ఎలకచర్ల చంగల్ రాయుడు, ఎస్ మణికుమార్, చంటి నాగరాజు, పలిగల రాజశేఖర్ గొండిపల్లి గంగాధర్, కోడూరు శివకుమార్, రంగనాద్ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

ఆర్టీపీపీలో కార్మికుడు మృతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో (ఆర్టీపీపీ) శుక్రవారం జరిగిన ప్రమాదంలో ముద్దనూరుకు చెందిన కాంట్రాక్టు కార్మికుడు భాష (49) మృతి చెందాడు. గ్యాస్ ప్లాంటు స్టేజ్-4లో భాష విధులు నిర్వహిస్తున్న సమయంలో రివర్సుగా వచ్చిన భారీ క్రేన్ వెనుక టైర్ల కింద పడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడిన భాషను తోటి కార్మికులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరుకు తరలించగా అక్కడ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన సుగవాసి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని భైరవ గుట్ట ఎం సి ఆర్ కళ్యాణమండపంలో జరిగిన వివాహ కార్యక్రమానికి రాజంపేట టిడిపి ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం శుక్రవారం హాజరయ్యారు. ఆయుబ్ ఖాన్ కుమార్తె వివాహం సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్లయ్య నాయుడు, శివకుమార్ నాయు డు, హరిప్రసాద్ నాయుడు, మడితాడు భాష, రమణయ్య, మస్తాన్ ఆంజనేయులు పాల్గొన్నారు.

మదనపల్లె డిఎస్పీగా కొండయ్య నాయుడు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (డిఎస్పి) గా కొండయ్య నాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడ డిజిపి కార్యాలయంలో ఉన్న ఆయన బదిలీపై మదనపల్లెకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న పూర్వ డిఎస్పి ప్రసాద్ రెడ్డి బదిలీపై విజయవాడ డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ డివిజన్ లోని పోలీసు అధికారులందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తామన్నారు. పోలీసులకు ప్రజలు, ప్రజా పాలకులు సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా మదనపల్లె లో రెండు వారాల క్రితం సబ్ కలెక్టర్ కార్యాలయ దహన ఘటన కేసు డిఎస్పి కి సవాల్ గా మారనుంది.

కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి: కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన గురువారం రాత్రి మదనపల్లె పట్టణంలో జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా, ఎన్ పి కుంట మండలం, వెలిచలమలకు చెందిన రామాంజులరెడ్డి ఉషారాణి (38) దంపతులు 15 ఏళ్ల క్రితం మదనపల్లె కు వలస వచ్చారు. వీరికి కుమార్తె వివర్ణ(18), కుమారుడు రూపేష్(13) లు ఉన్నారు. రెడ్డీస్ కాలనీలో నివాసముంటూ స్థానిక కదిరి రోడ్డులో బట్టల దుకాణం నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా వ్యాపారం సక్రమంగా జరగకపోవడంతో కుటుంబంలో సమస్యలు మొదలయ్యాయి. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో రాత్రి భర్త రామాంజుల రెడ్డి, కుమారుడు రూపేష్ లు టీవీ చూస్తుండగా తనకు చాలా తలనొప్పిగా ఉంది పడుకుంటానని చెప్పి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపేసుకుంది. ఎంతసేపటికి రాకపోవడంతో భోంచేసుందుకు పిలిచారు. ఎంతకూ పలకకపోవడం డోర్ తట్టగా గడియ పెట్టుకుంది. దీంతో బలవంతగా డోర్ ను బద్దలకొట్టి తెరిచి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందింది. భర్త పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని స్థానిక సర్వజన బోధన ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా
సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నాం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు కేంద్రంలో ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాలమహానాడు పీలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేపల్లి చంద్రయ్య ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం పీలేరులో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గంటపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల,మాట్లాడుతూ గతంలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కొట్టి వేసిన ఇదే అత్యున్నత న్యాయస్థానం నేడు ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఏ విధంగా వర్గీకరణ సమంజసం అని తీర్పు ఇచ్చిందో ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లోనే తీర్పు వచ్చిందని దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు గమనించాలని సంవత్సరాల తరబడి మెజారిటీ జనాభా కలిగిన ఎస్సీలు 15 పర్సెంట్ రిజర్వేషన్ కే పరిమితమై విద్యా ఉద్యోగాలలో ఇబ్బందులకు గురి అవుతా ఉంటే రిజర్వేషన్ పెంచే ఆలోచన చేయని కేంద్ర ప్రభుత్వం కేవలం కొన్ని అగ్రవర్ణ మనువాద రాజకీయ పార్టీల ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే ఇలాంటి తీర్పుకు మద్దతు తెలిపిందని ఈ విషయంపై తిరిగి మరల సుప్రీంకోర్టులో కేసు వేస్తామని ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని రెండు తెలుగు రాష్ట్రాల ఎంపీలు పార్లమెంట్లో వర్గీకరణకు మద్దతు తెలిపితే ఎంపీల ఇళ్ల ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తామని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలంతా ఏకతాటి పైకి వచ్చి భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేసే ఇలాంటి తీర్పులను వ్యతిరేకించాలని ఈ తీర్పుపై మేధావులు, సుప్రీం కోర్ట్ పునరాలోచించాలని కోరారు ఈ ఈ నిరసన కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున,సీనియర్ నాయకులు ద్వారక,జాతీయ అంబేడ్కర్ సేవా సంఘం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ రెడ్డయ్య, జిల్లా వ్యవసాయ అధ్యక్షులు దప్పేపల్లి సురేంద్ర, పీలేరు మాలమహానాడు మండల కార్యదర్శి టముకు ప్రభుతేజ,మండల సహాయ కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్, కార్యవర్గ సభ్యులు తుమ్మల రవి కుమార్, దుబ్బా వెంకటరమణ,డాబాల ద్వారకానాథ, పల్లంసురేంద్ర,తుమ్మలరవిచంద్ర, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెంగల్ రాయులు,తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం జిడిఎల నిరసన

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న జీడీఏ (జనరల్ డ్యూటీ అటెండర్స్) జీతాలు ఇవ్వాలంటూ శుక్రవారం ఆస్పత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేస్తున్న ఉద్యోగులకు 13 నెలలుగా జీతాలు అందడం లేదని శుక్రవారం ఆస్పత్రి ఎదుట బాధితులు నిరసన వ్యక్తం చేశారు. జీతాల కోసం పలుమార్లు మదనపల్లె, అన్నమయ్య జిల్లా అధికారులకు తమ గోడును చెప్పుకున్నా ఇంత వరకు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 మంది జిడిఏ లు మదనపల్లె మెడికల్ కళాశాలలో పనిచేస్తున్నారని, 13 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిందన్నారు. పిల్లలకు స్కూల్ ఫీజు కట్టలేని పరిస్థితి నెలకొని ఒక్కోసారి కుటుంబమంతా పస్తులతో గడపాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోలేదని, నెలలుగా జీతాలు లేక దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మానవతా దృక్పథంతో ఆలోచించి, మాపై దయచూపి జీతాలు మంజూరు చేయాలని కోరారు. ఈ వియయమై అస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎంఎస్ రాజు మాట్లాడుతూ... సర్వజన బోధనాస్పత్రి ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నుండి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు మారినప్పటి నుండి జీతాలు పడటం లేదని చెప్పారు. లోపం ఎక్కడుందో గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించి జిడీఎలకు జీతాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీడీఏలు పాల్గొన్నారు.

తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేదు

విశాలాంధ్ర-మదనపల్లి: తల్లిపాలకు మరో ప్రత్యామ్నాయం లేనే లేదని, బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని మదనపల్లె సరోజన బోధనాసుపత్రి సూపరింటెండెంట్లు డాక్టర్ ఎంఎస్ రాజు, డాక్టర్ పద్మాంజలిదేవిలు తెలిపారు. శుక్రవారం స్థానిక సర్వజన బోధనాస్పత్రినందు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు అతిసార, మధుమేహం, స్థూలకాయం వంటి జబ్బులు దరి చేరవన్నారు. బిడ్డకు తల్లిపాలు పట్టడం వల్ల పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఆరు నెలలు తల్లిపాలు తాగిన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలియజేశారు. దీంతోపాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. బిడ్డకు పాలిచ్చిన తల్లికి రొమ్ము, అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు రావని, బరువు పెరగరని తెలియజేశారు. కాబట్టి తల్లి అయిన ప్రతీ ఒక్కరు బిడ్డకు ఖచ్చితంగా ఎన్నో ప్రయోజనాలు సమకూరే తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం పట్టణంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు సురేష్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిఐఓ డాక్టర్ ఉషశ్రీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- పీలేరు : చిన్నారులకు సకాలంలో అన్ని టీకాలు సరైన ఉష్ణోగ్రతలులో సురక్షితంగా ఇప్పించడమే మనము శిశువులకి ఇచ్చే మొదటి జన్మదిన కానుక,అని జిల్లా వ్యాధి నిరోధక టీకాల నిర్వాహకణాధికారిని డాక్టర్ ఉషశ్రీ సిబ్బందికి సూచన లిచ్చారు.

శుక్రవారం జిల్లా వ్యాధినిరోధక టీకాల నిర్వాహణాధికారి డా. ఉషశ్రీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తలుపులను అకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉషశ్రీ వ్యాక్సిన్ ను భద్రపరచడానికి ముఖ్యమైన మార్గదర్శకాల్లో భాగంగా వాక్సిన్ నిల్వ ఉంచాల్సిన సరైన ఉష్ణోగ్రతలు, సెషన్ కు రోజువారీ ఖర్చు అయ్యే వాక్సిన్,మిగిలిన నిల్వలు పరిశీలించి, స్థానిక సిబ్బందికి ప్రస్తుత అమలవుతున్న జాతీయ ఆరోగ్య సేవలకు సంబంధించిన రికార్డ్స్ రిపోర్ట్స్ పరిశీలించి వాటి రూపకల్పనకు అవసరమగు సూచన సలహాలిచ్చారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య ఫార్మసిస్టు ప్రభావతి స్టాఫ్ నర్స్ లక్ష్మి

ప్రజల అభిమానం మరువలేనిది

మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రజల అభిమానం మరువలేనిదని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష తెలిపారు శుక్రవారం ఆయన రామసముద్రం మండలంలోని కమ్మవారిపల్లె లో సచివాలయాన్ని ప్రారంభించారు ఆయనకు ప్రజలు అడుగడుగున పెద్ద ఎత్తున పూలహారాలతో ఘన స్వాగతం పలికారు రామసముద్రం మండల ప్రజల ఆదరాభిమానాలు వెలకట్టలేని కొనియాడారు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి తక్షణం పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు ప్రజలకు ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు ఆర్ నడుంపల్లి పంచాయతీలోని మిట్టపల్లి వద్ద కోటి పది లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించారు ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల అభీష్టం మేరకు పనిచేస్తున్నారని చెప్పారు కార్యక్రమంలో మదనపల్లి ట్రాన్స్కో డి ఈ గంగాధర్ జీవన్ రెడ్డి ఏఈలు అజయ్ బాబు మస్తాన్ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెళ్ళ విద్యాసాగర్ దొరస్వామి నాయుడు గుర్రప్ప నాయుడు సర్పంచ్ ఇంజం వెకటరమణ మాజీ సర్పంచులు చలపతి నాయుడు వెంకటప్ప తిప్పన్న కృష్ణమూర్తి బిజెపి అధ్యక్షుడు ఆనంద్ రెడ్డప్ప నాయుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి కృష్ణంరాజు యాదవ్ స్థానికము రాజేష్ గౌని వారి శ్రీనివాస్ గౌడ్ మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు శివ శంకర్ ముని వెంకటస్వామి సుధాకర్ రెడ్డి మహేష్ రెడ్డి బిసి సెల్ వాల్మీకి విధి వెంకటరమణ రెడ్డప్ప రెడ్డి టేకుపల్లి రామ్మూర్తి రమణ మట్లవారిపల్లె కృష్ణమూర్తి బాలాజీ సుబ్రహ్మణ్యం నాయుడు శంకర్ నాయుడు శ్రీనాథ్ రెడ్డి లోకనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ పులివెందుల పట్టణంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మునయ్య తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మురళి మాట్లాడుతూ ముందుగా మందకృష్ణ మాదిగ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు ఎస్సీ వర్గీకర ణకు మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలకు అలాగే పులివెందులకు వచ్చి మాతో భాగస్వామ్యం అయినా బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మాదిగల 30 ఏళ్ల పోరాట కలను సాకారం చేయడంలో చివరి ఘట్టంలో ఉన్నందుకు సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును కనుగుణంగా ఎస్సీ వర్గీకరణ దిశగా అడుగులు వేసి మాదిగలకు చిరకాల స్వప్నం నెరవేర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీరాములు తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ నాయకులు ఈశ్వరయ్య సిద్దయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జరుగుతున్న జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో కత్తెర పురుగు నివారణ

విశాలాంధ్ర-లింగాల: సస్యరక్షణ చర్యలతో మొక్కజొన్న పంటకు సోకిన కత్తెర పురుగును నివారించ వచ్చని వ్యవసాయాధికారి రమేష్ అన్నారు. లింగాల మండలంలోని ఇప్పట్ల రైతు సేవ కేంద్రం పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో ఖరీఫ్ లో సాగు చేసిన మొక్కజొన్న పంటను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ప్రధాన సమస్యగా ఉందని దీని నివారణకు మొదటగా రైతులు లోతు దుక్కులు చేయడం వలన భూమిలో ఉండే ప్యూపాలు ఎండకు పక్షులు బారినపడి ఉధృతి తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే 4 లింగాకర్షక బుట్టలు అమర్చాలన్నారు. విత్తన శుద్ధి సాయంట్రేనిలిప్రోల్ లేదా థాయోమితకాజం 6 ఎమ్ఎల్ ఒక కిలో విత్తనానికి కలిపి చేసుకోవడం వలన పంటను 15-21 రోజులు కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే కత్తెర పురుగు ఉధృతి ఎక్కువ గమనించినట్లయితే ఇమ్మమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లేదా క్లోరాంట్రేనిలిప్రోలే 0.4 ఎమ్.ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. అలాగే 3జి గ్రాన్యుల్స్ గుళికలు మొక్క సూదులలో పడే విదంగా వేసి నివారించుకోవాలి.ఈ కార్యక్రమంలో ఇప్పట్ల రైతు సేవ కేంద్రం ఇంచార్జి హరిశిల్ప, రైతులు పాల్గొన్నారు

ప్రధానోపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి:ఎస్టీఎఫ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మున్సిపల్ మరియు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర అన్ని క్యాడర్ల ఖాళీలను ప్రమోషన్ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడపలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కనీసం ఇద్దరు ఉపాధ్యాయుల ను నియమించాలని, ఉపాధ్యాయులకు ప్రతినెల ప్రమోషన్లు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను బోధ నేతర కార్యక్రమాలనుంచి విముక్తి కల్పించాలని, జీవో 117 రద్దు చేయాలని, పాఠశాల నిర్వహణ కోసం అవసరమయ్యే పాఠశాల గ్రాంటును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హై స్కూల్స్ నందు అన్ని తరగతులలో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలను సమాంతరము గా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు జిల్లా కార్యదర్శులు ఆలమూరు ప్రసాదు, బి చంద్రశేఖర్ విద్యాసాగర్ ,రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిస్ ఒలింపిక్స్‌లో మన క్రీడాకారులు మరిన్ని పథకాలు సాధించాలి

- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్యారిస్ ఒలంపిక్స్ 2024 లో మన క్రీడాకారులు మరిన్ని పథకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఇండియా తరపున వివిధ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2024 ప్యారిస్ ఒలంపిక్స్ లో ఇండియా క్రీడాకారులు ఇప్పటికే మూడో పతకం సాధించడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు చదువు పైనే కాకుండా క్రీడలలో కూడా రాణించి గొప్ప క్రీడాకారులుగా ఎదిగి మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సమాజంలో క్రీడలకు మంచి గౌరవం ఉంటుందని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్లో స్వప్నిల్ కుసాలే అసాధారణ నైపుణ్యం, పట్టుదలతో కాంస్య పతకం సాధించాడు. ఈ విజయం మన అథ్లెట్లు, కోచ్ లు మరియు సహాయక సిబ్బంది కృషి మరియు అంకితభావానికి నిదర్శనమని ఈ విజయం మన దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్డివో గౌస్ బాషా, షాప్ కోచ్ చంద్రశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహన్‌ను కలిసిన తుంగ రమణయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ను జనసేన పార్టీ నాయకులు తుంగ రమణయ్య శుక్రవారం తెనాలిలోని జనసేన పార్టీ ఆఫీస్‌లో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా తుంగ రమణయ్య మాట్లాడుతూ. జనసేన పార్టీలో ఒక కీలకమైన నాయకుడిలా వ్యవహరిస్తూ పార్టీని ముందుకు నడిపించిన మా నాయకులు మనోహర్ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో తనదైన శైలిలో ముందుకెళుతున్నారని తెలిపారు. జనసేన పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ మా అధినాయకుడు పవన్ కళ్యాణ్ కు ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని పార్టీలోని ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు.

ఎస్సీ వర్గీకరణ వలన న్యాయం గెలిచింది

విశాలాంధ్ర - బద్వేలు : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకై గత మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో జరిగిన ఉద్యమం ఫలితంగా నిన్నటి రోజున భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించడం సమంజసం అని ఏడుగురితో కూడిన అత్యున్నత ధర్మాసనం తీర్పు వెలువరించిన నేపథ్యంలో శుక్రవారం బద్వేలు పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ "న్యాయం గెలిచింది" అంటూ నినాదాలు చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ యస్.సి వర్గీకరణ సాధన వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బద్వేలు పట్టణ యం.ఆర్.పి.యస్ అధ్యక్షులు గొడుగునూరు ప్రతాప్ మాదిగ మాట్లాడుతూ ఇది న్యాయం గెలుపు మరియు ఉద్యమ ఫలితమే కాని ఎవ్వరూ బాధపడనవసరం లేదు యస్.సి లందరికీ సమన్యాయం జరిగిందని యస్.సి సోదరులందరం కలిసి రిజర్వేషన్ల శాతం జనాభాకు తగినట్లు పెంచుకోవడానికి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.జగజ్జీవన్ రావ్ ఆశయ సాధన కమిటీ కార్యదర్శి తలారి రత్నం మాట్లాడుతూ యస్.సి వర్గీకరణ ద్వారా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు పేద వర్గాల అభివృద్ధికి,సమానత్వానికి రచించిన రాజ్యాంగం గెలిచిందని, భారత అత్యున్నత న్యాయ స్థానానికి ధన్యవాదములు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కొలవలి వేణుగోపాల్ టి.డి.పి బి.సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి,యం.ఆర్.పి.యస్ నాయకులు బంకా రంగనాయకులు, గంగిపోగు నర్సింహ్ములు,మొలక గురయ్య,బద్దెపోగు ప్రసాద్, కోడూరు చిన్నయ్య ,టైలర్ శీను,తలారి సుబ్బరాయుడు, నాగార్జున, ఆవాజ్ కమిటి కార్యదర్శి రసూల్,బి.సి సంక్షేమ సంఘం నాయకులు యస్.యన్ సుబ్బరాయుడు,రాజగోపాల్,మణికంఠ,వెంకటరమణ, డి.బి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యన్.చిన్నయ్య, దళిత నాయకులు బాలరాజు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారి కొప్పర్తి మోహన్ రెడ్డిపై

కాల్ మనీ కేసు బనాయించాలి

ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చెన్నూరు మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గాజులపల్లె శివ నాథ్ రెడ్డి అలియాస్ శివ, కడప టౌన్ సెవెన్ రోడ్ సర్కిల్ నందు వి ఆర్ సి ఆర్ ట్రావెల్స్ లో టికెట్ బుకింగ్ కౌంటర్ నందు పనిచేస్తూ ఉండేవాడు, గడిచిన కొద్ది రోజుల క్రితం తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా కొంతమేరకు కడప నబి కోటకు చెందిన కొప్పర్తి మోహన్ రెడ్డి అనే ఫైనాన్సర్ దగ్గర పది రూపాయల వడ్డీతో కొంతమేరకు అప్పు చేసి నెల నెల వడ్డీలు చెల్లిస్తూ ఉండేవాడు, ఇక వడ్డీలకు బారు వడ్డీ, చక్ర వడ్డీలు చెల్లిస్తూ, డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో తనకు కొంత సమయం ఇవ్వమని కోరగా 1-8-2024తారీకు సాయంత్రం ఏడు గంటలకు కడప ఏడు రోడ్ల కూడలి వద్ద శివనాథరెడ్డిని షర్టు పట్టుకొని చెప్పుకోలేని భాషలో నీచాతి నీచంగా తిట్టడం,కొట్టడం జరగడంవల్లఅవమాన భారంతో తన సొంత గ్రామమైన ఉప్పర పల్లెలోని తన ఇంట్లో ఉరి వేసుకుని మరణించాడని ఈ మరణానికి కారకుడైన కొప్పర్తి మోహన్ రెడ్డి కాల్ మనీ కేసు బనాయించాలని జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఇటువంటి వడ్డీ వ్యాపారస్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొప్పర్తి మోహన్ రెడ్డి ఇదే కాక గతంలో ఇతని అధిక వడ్డీల తట్టుకోలేక ఇంకొంతమంది మరణించిన మాట వాస్తవం అని ఆయన తెలియజేశారు, ఇప్పటికైనా ఫైనాన్సర్ కొప్పర్తి మోహన్ రెడ్డిపై చర్యలు తీసుకొని శివ కుటుంబానికి న్యాయం చేయాలని ఇలాంటి వ్యాపారస్తులపై జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఇతనిపై కాల్ మని కేసులు పెట్టి జైల్లోకి పంపాలని ఆయన తెలియజేశారు ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు లింగ మూర్తి పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సిద్ది రామయ్య మక్బూల్‌భాషలు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని రవి హాల్ ఏరియా కి చెందిన శ్రీ లతా అనే గర్భిణీ స్త్రీ కి అత్యవసర పరిస్థితుల్లో నాయబ్ సాబ్ వీధి కి చెందిన రెడ్డమ్మ అనే స్త్రీ కి గర్భ సంచి ఆపరేషన్ కు అరదుగా దొరికే (0-)రక్తం శ్రీను అనే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ చే (0-) అలాగే, (0o) కరెంట్ ఆఫీస్ ఉద్యోగి వెంకట్ చే రక్తదానాలు చేయించినట్లు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ కమిటీ సభ్యులు మహమ్మద్, అసరార్,రక్తదాతలు రక్త నిధి సిబ్బంది సవిత పాల్గొన్నారు.

రాజ్యమేలుతున్న అక్రమాలు!

- ప్రభుత్వ భూములు పరులపాలు
- ఖనిజ సంపద లూటీ
- ఏసీబీ దాడులే తార్కాణం
- నూతన తాహసీల్దార్‌కు బహిరంగ లేఖ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలంలో ప్రభుత్వ భూములను కబ్జా చేయడం మొదలు విలువైన ఖనిజ సంపదను దోచుకుంటున్న వైనం అందరికీ తెలిసిందే. ప్రభుత్వ చట్టాలను, నియమ నిబంధనలను పక్కకు రాజేసి ఇష్టానుసారం అక్రమాలకు పాల్పడుతున్న వైనాలపై ఈ ప్రాంత ప్రజలు నూతనంగా మండల తాహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న శోభన్‌బాబుకు బహిరంగ లేఖ ద్వారా వివరిస్తున్నారు. ఎర్రగుంట్ల, వీరపునాయుని పల్లె, కమలా పురం మండలాల సరిహద్దు ప్రాంతమైన కోడూరు సమీపంలోని సుమారు 500 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురై సదరు వ్యక్తులు పంటలను కూడా చేస్తున్న విషయం బహిరంగ రహస్యమే. అయినప్పటికీ రెవెన్యూ శాఖ ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో ఘోరంగా విఫలమైంది. ఈ వ్యవహారంలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగుల సహకారం కూడా ఉన్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా భూ కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది. మండల పరిధిలోని పెన్నా నది నుండి ఇసుక సైతం అక్రమ రవాణాకు గురవుతోంది. అంతేకాకుండా గ్రావెల్, ఎర్రమట్టి, సుద్దమట్టి ప్రభుత్వ భూముల్లోని ఎర్ర, నల్ల మట్టిని సైతం ఇతర ప్రాంతాలకు తరలివెళుతోంది. ఈ విషయాలు సదరు ప్రభుత్వ శాఖల అధికారులకు తెలియంది కాదు. అయినప్పటికీ అక్రమ దందా నిరాటంకంగా కొనసాగుతుండడం వెనుక బలంగా పనిచేస్తున్న శక్తులు ఏవో ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. వాస్తవానికి రెవెన్యూ శాఖలో క్షేత్రస్థాయి నుండి సిబ్బంది ఉంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కదలిక అధికారుల దృష్టికి వచ్చే అవకాశం ఉంది. అలాంటి సమాచార వ్యవస్థ పటిష్టంగా కలిగి ఉన్నప్పటికీ కొన్ని అక్రమ దందాలు ఎలా కొనసాగుతున్నా యో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రౌతు కొద్దీ గుర్రం అన్న చందంలా మండల స్థాయి అధికారులు ఇలాంటి దందాలను నియంత్రించాలన్న సంకల్ప బలాన్ని కలిగి ఉంటే తప్పక వీటికి అడ్డు కట్ట వేయవచ్చు. ఇటీవలి కాలంలో ప్రమాదకరమైన రసాయనిక ద్రావకాల వినియోగం ఈ ప్రాంతంలోని పరిశ్రమ లలో అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో ద్రావకాల రవాణా కూడా అదే స్థాయి లో ఉంది. సదరు వాహనాలు రోడ్లపై వెళుతున్న సమయంలో ముక్కుపుటాల దిరే దుర్వాసనను ఈ ప్రాంత ప్రజలు భరించాల్సి వస్తోంది. సిమెంటు పరిశ్రమలకు రవాణా అవుతున్న కార్బన్ పౌడర్ కేంద్రాలు కూడా కనిపిస్తున్నాయి. ఇక్కడి రెవెన్యూ కార్యాలయంలో కొందరు కిందిస్థాయి ఉద్యోగులు రైతుల భూములకు సంబంధించి సర్వే నెంబర్లను రికార్డులలో తొలగించడం, మార్పులు చేర్పులు చేస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇక్కడి అవినీతిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఇప్పటికి రెండు దఫాలు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు చేసి ఉన్నారు. అవినీతి కేసుల్లో ఒక డిప్యూటీ తాహసీల్దార్, ఒక వీఆర్ఓ అరెస్టు కూడా అయ్యారు. అంతేకాకుండా ఇక్కడి రికార్డులను ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన ఉదంతం కూడా ఉన్న విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు తమ బహిరంగ లేఖలో ఉటంగించారు. ఇదిలా ఉండగా ఇలాంటి అనేక సవాళ్ల మధ్య సోమవారం మండల తాహసీల్దార్‌గా శోభన్‌బాబు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈయన ఏ మేరకు ఈ వ్యవహారాలపై దృష్టి సారిస్తారో వేచిచూద్దాం.

డీఎస్పీ బదిలీలల్లో వివక్ష ఎందుకు..?

విశాలాంధ్ర-పులివెందుల: ఇటీవల రాష్ట్రం జరిగిన డీఎస్పీ బదిలల్లో వివక్ష ఎందుకని రెడ్డి కమ్యూనిటీ డెవలప్ మెంటు సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంధర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్పీల బదిలీలు చూస్తుంటే రెడ్డి జాతిని అణగదొక్కే ప్రయత్నం జరుగుతోంద నిపిస్తుందన్నారు. ఒక రెడ్డికి కూడా డిఎస్పీ పోస్టింగ్ ఇవ్వలేదన్నారు. .96 మంది డీఎస్పీలను గురువారం(ఆగష్టు 1) బదిలీ చేసి అందులో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించి ఒక్కరికీ పోస్టింగ్. ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం భారీస్థాయిలో 96 మంది డీఎస్పీలను బదిలీ చేసిందని వారిలో బదిలీ చేసిన 96 మంది జాబితాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన డీఎస్పీలు 15 మంది ఉన్నారని తెలిపారు. కనీసం ఒక్కరికి కూడా, ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. బదిలీల వ్యవహారం చూస్తే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పోలీసు అధికారులను ఉద్దేశపూ ర్వకంగా వేధించాలన్నది ప్రభుత్వ పరిపాలన అనుగుణంగా చేసుకుందన్నది స్పష్టమవుతోందన్నారు. డీఎస్పీ బదిలీల తీరుపై రెడ్డి కమ్యూనిటీ అసహనానికి గురవుతోందన్నారు. ఈ వైఖరిని రెడ్డి.కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరపున ఖండిస్తున్నట్లు సురేందర్‌రెడ్డి తెలిపారు.

సుప్రీంకోర్టు నిర్ణయంతో అందరూ ఏకీభవించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 77 సంవత్సరాల భారత వని లో భారత రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్‌ల కలలు నేటికీ సాకారం అవుతున్నాయని నవ్యాంధ్ర ఎంఆర్పీఎస్ కడప జిల్లా అధ్యక్షులు గుడిమి జయరాజు అన్నారు. స్థానిక మాసాయిపేటలోని ఆ సంఘం కార్యాలయంలో డా.బీఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ అంశం దళిత జాతి మాల,మాదిగ అన్నదమ్ముల భాగ పరిష్కారంలో భాగంగా సుప్రీం కోర్టు నిర్ణయంతో ప్రతి ఒక్కరు ఏకీభవించాల్సిం దేనని తెలిపారు. మాల మాదిగలు వర్గీకరణ అంశంలో బేషజాలకు పోకుండా ఉండాలని కోరారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశం పాలకవర్గం చేతిలో ఆయుధంగా మార కుండా దళితులంతా అధికార పక్షం చేతిలో కీలు బొమ్మలు గా ఉండొద్దని మనవి చేశారు. తక్షణమే ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేసి మాల మాదిగలకు వాటాల వారీగా విద్యా, ఉద్యోగం రాజకీయం అన్ని అంశాలలో అమలు చేయాలని సూచించారు. దళిత మాదిగ జాతి పక్షాన తమ జాతి కల సాకారమైన వేళ శత కోటి ధన్యవాదాలు ప్రతి ఒక్కరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు జి.గరుడాద్రి, కంచుపాటి బాబు, టి.ఓబులేసు, వై. రవికుమార్, వీర, రెడ్డప్ప, సురేష్, రాజేంద్ర, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిరుపతికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన సచివాలయం ఉద్యోగి



విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు విజయనగర్ కాలనీకి చెందిన పెన్షన్ లబ్ధిదారు. కటారి అరుణ్ కుమార్ తిరుపతిలోని స్విమ్స్ హాస్పిట ల్లో చికిత్స పొందు తున్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మైదు కూరు పదో వార్డు అమెనీటిస్ సెక్రటరీ ముని శంకర్ రాజు తన సొంత ఖర్చులతో శుక్రవారం తిరుపతికి వెళ్లి హాస్పిటల్ లో ఉన్న ఆయనకు రూ. 10 వేలు పెన్షన్ అందజేశారు. సచివాలయ ఉద్యోగి ముని శంకర్ రాజుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞత లు తెలియజేశారు. తిరుపతికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన సందర్భంగా మైదు కూరు పురపాలక మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా మునిశంకర్ రాజును ప్రత్యేకంగా అభినందించారు.

వ్యవసాయ పద్ధతులు ద్వారా అధిక దిగుబడులు

విశాలాంధ్ర-రామాపురం: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉత్తమ వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని లక్కిరెడ్డి పల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎమ్.జయారాణి పేర్కొన్నారు. శుక్రవారం రామాపురం మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ. గొల్లపల్లి గ్రామంలో నిర్వహిం చిన పొలంబడి కార్యక్రమానికి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పొలం బడి ఆవశ్యకతను తెలియజేశారు.భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడకం ద్వారా అధిక పెట్టుబడి తగ్గించి ఎక్కువ దిగుబడి సాధించ వచ్చని, వేరుశనగ పంటలో విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని అన్నారు,అలాగే వేరుశనగ పంట చుట్టూ నాలుగు వరుసలలో జొన్న పంటను రక్షక పంటగా వేసుకోవడం ద్వారా తామర పురుగులను నివారించవచ్చని తెలిపారు. అలాగే ఆముదం పంటను ఎర పంటగా వేసుకోవడం ద్వారా పొగాకు లద్దె పురుగును నివారించుకోవచ్చు అన్నారు. అలాగే వేరుశనగ పొలంలో రసం పీల్చు పురుగుల నివారణకు వేప నూనె పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమం లో వ్యవసాయ అధికారినాగమణి ,రైతు సేవ కేంద్రం సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు సెమినార్లు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయచోటి : ఇంజనీరిం గ్ విద్యార్థులు ఆర్టిఫి షియల్ ఇంటిలిజెన్సీ సెమినార్ల ను సద్వినియోగం చేసు కోవాలని రిసోర్స్ పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ కోరారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరిం గ్ కళాశాల లో శుక్రవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధా) ఆధారిత ఉద్యోగ ఉపాధి అవకాశాలపై రెండు రోజుల వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ప్రొఫెసర్ డాక్టర్ టి. మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన హాజరైన విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ తెలివైన సొంత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉన్న ప్రోగ్రాం ఆధారం తో నడిచే కంప్యూటర్లకు సంబంధించిన ఇంజనీరింగ్ విజ్ఞానమే కృత్రిమ మేధా అని, వివేకానికి సవాలుగా ఉన్న సమస్యలను పరిశీలించి ఉత్తమ పరిష్కారాలను రాబట్టడమే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లక్ష్యం అని అభిప్రాయపడ్డారు. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి వెబ్ డెవలప్మెంట్ కార్యాన్ని సులువుగా వివిధ అంశాలను పొందుపరుస్తూ అభివృద్ధి పరచవచ్చని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని, సాధారణ పరిస్థితుల్లో మనుషులు ఆలోచించని రీతిలో కూడా కంప్యూటర్లను ఆలోచించగలిగేలా చెయ్యడం కృత్తిమ మేద పరిశోధకుల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గులాబీ రంగు పురుగును అరికట్టాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రైతులు గులాబీ రంగు పురుగును అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని జమ్మలమడుగు ఏవో చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు మండలంలోని పోన్నతోట గ్రామంలోని బాలాంతయ్య రైతు సాగు చేసిన పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతు బాలాంతయ్య సాగుచేసిన పత్తి పంట 65 రోజులు అయినందు వలన సందర్శించడం జరిగిందన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన రసం పీల్చే పురుగులు ఉధృతి గమనించడం జరిగిందన్నారు. పచ్చ దోమ, తెల్ల దోమ మరియు తామర పురుగులు నివారణ రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. పసుపచ్చని జిగురు పల్లాలను పొలంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గులాబీ రంగు పురుగు ఆశించకుండా పక్షిస్తావరాలను మరియు లింగా ఆకర్షగా బుట్టలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ భాష, రైతులు మరియు రైతు కూలీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటీ, ఒంటిమిట్ట, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, సంబేపల్లి, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444